


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు 8


# నూతన సర్పంచ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానం

**కోస్గి సూర్యన్యూస్:** నిండు మనసుతో మీరు ఆశీర్వదించి గుండెల్లో పెట్టుకోవడం వల్లే ముఖ్యమంత్రి హోదాలో మీ ముందు నిలబడ్డానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గిలో నూతనంగా ఎంపికైన సర్పంచులకు మరియు వార్డు సభ్యులను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కొడంగల్ ప్రజలకు మాట ఇస్తున్నానని అన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ఇక్కడ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా కొడంగల్ ను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎన్నికలప్పుడే









పార్టీలు పంతాలు.. ఎన్నికలు ముగిసాయి.. ఇక పార్టీలు పంతాలు లేవు అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని మన నియోజకవర్గంలో ఎవరిపై వివక్ష చూపకుండా చిన్న చిన్న సమస్యలు ఉంటే పక్కన పెట్టాలని అన్నారు. గ్రామ కక్షలకు తావు లేకుండా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధిచేసుకుందామని అన్నారు. కొడంగల్ వేదికగా 12706 మంది సర్పంచులకు సూచన చేస్తున్నా చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు, మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు ప్రత్యేక డెవలప్ మెంట్ ఫండ్ అందిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నిధుల నుంచి నేరుగా సర్పంచులకే ఫండ్ అందిచే బాధ్యత నాది అని సర్పంచులకు సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులకు ఇది అదనమన్నారు. సర్పంచుల గౌరవం పెంచాలనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి సన్న బియ్యం తోపాటు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 9 నెలల్లో 9 వేల కోట్లు రైతు భరోసా అందించామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు ఎవరికి అందకపోయినా సర్పంచులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చూసే బాధ్యత నాదేనని, చదువొక్కటే మన జీవితంలో మార్పు తెస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా ఆరు గ్యారంటీల అమలు చేసి సంక్షేమ తీరుతామని అన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే లు బెల్ మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, తాలూకా ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, రఘువర్ధన్ రెడ్డి, యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో..

# మాయాజాలం

- తరుగు పేరుతో నిలువు దోపిడి
- మిల్లులోనూ చేతివాటం
- బోనస్ కూడా నష్టమే
- అన్నదాతల అష్ట కష్టాలు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరిధాన్యం కొనుగోలులో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు 2375 మద్దతుధర ప్రకటించింది. కొనుగోలు కేంద్రాలకు సరుకు తీసుకెళ్ళిన రైతులు తరుగు పేరుతో జరుగుతున్న దోపిడితో లబోదిబో మంటున్నారు. కేవలం కొనుగోలు కేంద్రాలలోనే కాకుండా మిల్లులో కూడా మిల్లర్లు చేతివాటాన్ని ప్రదర్శించడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు ప్రభుత్వం ఇస్తున్న బోనస్ కూడా నష్టమేనని పలవురు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపరించడంతో రైతులు ఆందోళనకు గురౌతున్నారు. కొనుగోలు కేంద్రాలలో 40 కేజీల బస్తాకు వస్తావానికి 650 గ్రాముల తరుగు తీయాల్సి ఉండగా ఇందుకు భిన్నంగా 40 కేజీల బస్తాకు ఒకటిన్నర కేజీల తరుగు పేరుట ధాన్యాన్ని తీస్తున్నారు. నాణ్యత గల ధాన్యానికి ఒకవిధంగా, నాణ్యతలేని సరుకుకు మరోవిధంగా తరుగు తీస్తుండడం వల్ల రైతులు నష్టపోతున్నారు. రైతులతో మాట్లాడిన తర్వాతే ధాన్యం కొనుగోలు తరుగు తీస్తున్నాము అని అధికారులు చెబుతున్నప్పటికిని వాస్తావానికి తమతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే అటోమిటిక్‌గా తరుగు పేరిట ధాన్యం తగ్గిస్తున్నారు అని ఆరోపించారు. 40 కేజీల బస్తాకు 39 కేజీల తూకం వేస్తారు అని వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాల తర్వాత

మిగతా 2లో

## నర్వలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి
- నర్వ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం
- నూతన సర్పంచ్ హన్మంత్ రెడ్డి, ఉపసర్పంచ్ దండు అజయ్ కుమార్

**నర్వ సూర్య న్యూస్:** నర్వ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిధిగా హాజరై, ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,

మిగతా 2లో





## మాదాసి కురుమలను ఎస్సీల్లో చేర్చాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కురుమ మాదాసి లను ఎస్సీ జాబితాలో చేర్చాలని పాలమూరు ఎంపి డికే అరుణకు నారాయణపేట మండలం బైరంకొండ కురుమలు వినతి పత్రం అందజేశారు. నారాయణ పేట జిల్లా లోని , మండలం లోని కురు మాలను ఎస్సీ లొ చేర్చి అందరికీ ఎస్సీ కుల ధృవ పత్రం ఇచ్చే విధంగా ప్రభుత్వానికి తెలియజే యాలని కోరారు.ఇప్పటికే దేశం లోని పలు రాష్ట్రాల్లో ఇస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అని, తెలిపా రు ఇట్టి కార్యక్రమంలోజిల్లా నాయకులు శంకరోల రవి, జిల్లా నాయకులు ఆశప్ప,ముఖాల రవి,నర్సింలు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## గీతారాణిని సన్మానించిన అధికారులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండల కేంద్రం నూతన సర్పంచిగా ఎన్నికైన గీతారాణి,ఉప సర్పంచ్ అజహార్ అలీలు బుధవారం తొలిసారిగా మండల ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్, మండల పశువైద్యాధికారి దివ్యభారతి,ఏపీవో జ్యోతి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎస్బిఐ మేనేజర్ శరత్ చంద్ర,ఏపీజీబీ సిబ్బంది,కేజీబీవీ సిబ్బంది తదితరులు సర్పంచ్, ఉపసర్పంచ్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్,జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహ చారి, ఎంపీఓ భద్రూ నాయక్, డిటి సువర్ణ,మెండే శ్రీను,పుట్టి అంజయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, కారోబార్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాయాజాలం

(మొదటిపేజీ తరువాయి)

మిల్లులకు ధాన్యం తరలిస్తే అక్కడ కూడా తాల్ పేరిట ఒక కిలో వరకు ధాన్యం దోపిడి చేస్తున్నారు అని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో పెద్ద ఎత్తున వరి ధాన్యం మార్కెట్‌కు వచ్చింది. ఈ నెల ఆఖరు వరకు రైతుల పంట ఉత్పత్తులు వ్యవసాయ మార్కెట్‌కు వస్తాయి అని అధికారులు అంటున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నుండి మిల్లుల వరకు ధాన్యం తరలింపు వ్యవహారం అంతా డియం సివిల్ సప్లయ్ అధికారులు చూస్తుండగా, ప్రభుత్వం సన్నంకంవరిధాన్యానికిఇస్తున్నబోనస్‌వ్యవహారండియస్ఓఅధికారులు పర్యవేక్షిస్తున్నారు.

***ఇష్టారాజ్యంగా దోపిడి : రైతు గడ్డం నరేందర్, వింజమూరు***



తాము కష్టపడి పండించి అమ్మకానికి కొనుగోలు కేంద్రాల వద్దకు వరి ధాన్యాన్ని తీసుకొరాగ అక్కడ తరుగు పేరిట దోపిడి జరుగుతుంది. 40 బస్తాల సంచికి కిలో నుండి కిలోన్నర వరకు తరగు తీస్తున్నారు. అదేవిధంగా మిల్లులో కూడా కిలో వరకు తాల్ పేరిట దోపిడి జరుగుతుంది. బోనస్ డబ్బులు కూడా నష్టపోవల్సి వస్తుంది. ఇప్పటికైన ఉన్నత అధికారు చర్యలు తీసుకోవాలి.

***దోపిడిని అరికట్టాలి : రైతు కొత్తూరు వెంకట్‌రామ్ రెడ్డి, వింజమూరు***



మద్దతు ధరకోసం కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించగా అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది. కొనుగోలు కేంద్రాల వద్దనే కాకుండా మిల్లుల వద్ద కూడా తరుగు పేరిట రైతులను ముంచుతున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నత అధికారలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఇక్కడ జరుగుతున్న అక్రమాల వల్ల చిన్నకారు, సన్నకారు రైతులు బోనస్ డబ్బులలో కూడా పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ఇప్పటికైన చర్యలు తీసుకొని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి.

## గచ్చు బావిని పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పురాతన శివాలయం కోనేరు గచ్చు బావి వద్ద జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం రాత్రి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కోనేరు వద్ద జరుగుతున్న పూడికతీత పనులను వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమూద్ షేఖ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, నాయకులు రామరాజు, సంతు యాదవ్, జంగయ్య గౌడ్, శేఖర్, భాస్కర్, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

# అది నవీన్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

### - వనపర్తి కలెక్టర్, ఎస్పీలకు దళిత సంఘాల జేఏసీ వినతి





**పాలమూరు సూర్య న్యూస్:** దేవరకద్ర మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల నందు సి. ఈ. సి మొదటి సంవత్సరం చదువుతూ నవంబర్ 9 న తన తోటి మిత్రులతో బయటకు వెళ్లి మదనాపురం కాలువ లో శవమై తేలిన ఆది నవీన్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని దళిత , ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బుధవారం దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్, ఎస్. పీ లను కలిసి దుర్ఘటనకు గల కారణాలు వెలికి తీయాలనీ, బాలుడి తో వెళ్లి బాలుడు లేకుండా తిరిగి వచ్చిన నాలుగురు విద్యార్థులను విచారణ చేయాలని, నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నాయకులు కంచిమి లక్ష్మణ్, రవీందర్ బాబు, దళిత సంఘాల నాయకులు బోయపల్లి నర్సిములు, మీసాల కుర్మయ్య,భోజ రాజు, మాణిక్యం రాజు,కురుమూర్తి, సింగిరెడ్డి పరమేష్, బ్యాగరి వెంకట్ స్వామి, పాతురి రమేష్,గడ్డం నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

## భారతమాల జాతీయ రహదారి భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** భారతమాల జాతీయ రహదారి భూసేకరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసాగర్, తడికొండ, హస్నాపూర్ గ్రామాలకు చెందిన రైతులతో ఆమె నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాల ను తెలుసుకున్నారు. సమావేశానికి హాజరైన పలువురు రైతులు జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతే తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల రహదారి అలైన్‌మెంట్‌ను మార్చాలని కలెక్టర్‌ను కోరారు. రైతుల విజ్ఞప్తులకు స్పందించిన కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భారతమాల జాతీయ రహదారి ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన. ప్రాజెక్టు అని,రైతుల విజ్ఞప్తులను నేషన హైవే అథారిటీ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. అక్కడ నుండి వచ్చిన ఆదేశాల మేరకు నడచుకుంటామని తెలిపారు. భూసర్వేను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు సహకరించాలని రైతులను ఆమె కోరారు. అలాగే భూసేకరణకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు తగిన పరిహారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, రైతుల సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వాడ వాడలా పారిశుధ్య పనులకు శ్రీకారం

### - ప్రతి వార్డుకు తాగునీరు అందించడమే లక్ష్యం - పాఠశాలల పై ప్రత్యేక దృష్టి - సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి





**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ మాసయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం వాడవాడల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని పలు వార్డులోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని జెసిబి సహాయంతో తొలగించేందుకు పనులు ప్రారంభించారు. అదేవిధంగా పలు వార్డుల్లో వార్డు సభ్యులతో కలిసి పర్యటిస్తూ వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీటి పైపుల లీకేజీల కారణంగా తాగునీటి సమస్య ఏర్పడడంతో అక్కడికి చేరుకుని సమస్యలను పరిశీలించారు. తొందర్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు త్వరగా పనులు పూర్తి చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందినీ ఆదేశించారు. అలాగే మండలంలోని హరిజనవాడ పాఠశాలను మరియు గురుకుల మరియు కస్తూర్బా పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీలేదని ఆయన ఉపాధ్యాయుల కు సూచించారు. పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నర్వలో నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. గ్రామాలు, మండలాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. నర్వ మండలంలో ప్రతి గ్రామానికి దాంబర్ రోడ్డు లేని ఊరు ఉండరాదని అన్నారు. నర్వ మండలాన్ని డెవలప్ చేయడానికి తప్పకుండా కృషి చేస్తానని మంత్రి తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 94 మంది సర్పంచులు నూతనంగా ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులకు అరుదైన అవకాశం దక్కిందని, అవకాశం సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధిలో భాగంగా ముందుకు సాగాలని తెలియజేశారు. ప్రజలు మీపై నమ్మకంతో మిమ్ములను గెలిపించారని, సేవా గుణంతో ముందుకు సాగాలని తెలిపారు. నర్వ గ్రామ సీనియర్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ నర్వ గ్రామంలో పాతబడిన ఇండ్లు, గ్రామంలో ఉన్న ముండ్ల కంపను నా సొంత ఖర్చులతో తొలగిస్తాననీ నావంతు గ్రామ అభివృద్ధిలో భాగంగా నా బాధ్యతగా పలుపంచుకుంటాననీ అన్నారు. నర్వ గ్రామ నూతన సర్పంచ్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించారని తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కృషి తెలియజేశారు. ప్రతి వార్డు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, పారదర్శకంగా పాలన సాగిస్తానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని నర్వ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, జగదభి రెడ్డి, దళిత నాయకుడు దండు అయ్యప్ప, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజిరెడ్డి, డాక్టర్ శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ మధుసూదన్ రెడ్డి



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న బూరుగుపల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దడమే నాలక్ష్యమని సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు, గ్రామంలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రజల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు. గ్రామంలో ఉన్నఅభివృద్ధి పనుల గురించి చర్చించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి పుత్రిక లక్ష్మికి డాక్టరేట్



**మహబూబ్ నగర్ సూర్య పియూ న్యూస్ :** గత దశాబ్ద కాలంగా పాలమూరు యూనివర్సిటీలో జంతు శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఆర్ లక్ష్మి డా రాహుల్ సింగ్ పర్యవేక్షణ లో సిర్రినస్ మ్రిగాల పై కృష్ణా నది (తెలంగాణ)లో మైక్రోప్లాస్టిక్స్ మరియు భారీ లోహాల సంచితం యొక్క సాపేక్ష కాలుష్యం అనే అంశం పై 5 సంవత్సరాలు సుదీర్ఘ పరిశోధన లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ జలంధర్, పంజాబ్ లో పీహెచ్డీ వైవా వోస్ దిగ్విజయంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టర్ లక్ష్మీప్రస్తుము మహబూబ్నగర్ జిల్లా నంచర్ల ఏల్కి చెరువు తండావాసి వీరి తల్లిదండ్రులు రామావత్ మంగ్లీ బాయ్ మాన్ సింగులు మహారాష్ట్ర పూణే లో భవన కార్మికులు గా పనిచేస్తున్న తరుణంలో లక్ష్మీ అక్కడే జన్మించి ప్రాథమిక విద్యను పూణేలో పూర్తి చేసుకుని మహబూబ్నగర్లోని నంచర్ల హై స్కూల్ విద్యను అభ్యసించినారు .అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ జంతుశాస్త్రం పట్టా పొందారు బాల్యం నుండి అనేక రకాల సమస్యలు ఎదుర్కొని డాక్టరేట్ పట్టా పొందడం పట్ల పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎం శ్రీనివాస్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు బుధవారం అభినందించారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ లక్ష్మీ పీహెచ్డీ మాట్లాడుతూ ,లక్ష్మి సామాజిక ఆర్థిక సమస్యలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని డాక్టరేట్ పట్టా పొంది విద్యార్థినులకు ప్రేరణ మార్గదర్శకులు అయ్యారని మరిన్ని పరిశోధనా పత్రాలు కార్యక్రమాలు చేపట్టి పాలమూరుకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ప్రవీణ ,అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ ఎస్ ఎన్.అర్జున్ కుమార్ ,డాక్టర్ ఎన్.వేణు ,డాక్టర్ ఎస్. రవికుమార్ ,డాక్టర్ బి.స్వాతి అభినందన సభకు హాజరయ్యారు. ప్రస్తుతం డాక్టర్ ఆర్. లక్ష్మీ మహిళా వసతి గృహము వార్డెన్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ పట్టా పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ ఎన్. కిషోర్ ,డాక్టర్ పి.సబిత కుటుంబ సభ్యులు ఆచార్యులు అభినందించారు.

## వార్డ్ మెంబర్ ప్రమాణాగా మధు గౌడ్ ప్రమాణ స్వీకారం



**సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి ఇటీవల జరిగిన స్థానిక ప్రమాణ స్వీకారంసంస్థల ఎన్నికల్లో పెద్దదగడ గ్రామం 11వ వార్డు మెంబర్గా వేముల మదగౌడ్ బుధవారం నాడు పంచాయతీ కార్యదర్శి ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనివార్య కారణాలవల్ల సోమవారం నాడు అందుబాటులో లేకపోవడంతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారాలు చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా వేముల మధు గౌడ్ ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలను స్వీకరించి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పెద్దదగడ గ్రామ వార్డు మెంబర్ గా బాధ్యతలు పొందిన తానూ గ్రామాన్నీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తాను. తనపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజల ఆశీర్వదంతో అధిక ఓట్లు వేసి గెలిపించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు నేను ఇంతటి మెజారిటీతో విజయం సాధించే విధంగా కృషిచేసి, మనోధైర్యాన్నిచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయన కుమారుడు జూపల్లి అరుణ్ కుమార్ గ్రామ ప్రజలకు ధన్యవాదములను తెలిపారు.

# పేట వ్యవసాయ మార్కెట్‌ను రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దుతారు

**- మార్కెట్ చైర్మన్ శివారెడ్డి**
**- 2.44 కోట్లతో కవర్ షెడ్**
**- 96 లక్షలతో 47 దుకాణాల మరమ్మతులు**



**నారాయణపేటటౌన్ సూర్యన్యూస్:** నారాయణపేట మార్కెట్‌యార్డును రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతానని మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివ రెడ్డి అన్నారు.మంగళవారం మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం. రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పంటలను నిల్వ చేసుకోవడానికి వీలుగా 2.44 కోట్లతో కవర్ షెడ్ నిర్మాణం, 96 లక్షలతో 47 దుకాణాల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. రబీ సీజన్ పంటలు మార్కెట్ కు చేరేవరకు శరవేగంగా ఈ పనులను పూర్తి చెయ్యాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యాన్ని కలిగించకుండా పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నామని అన్నారు. త్వరలోనే మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, వైస్ చైర్మన్ కోనంగెరి హన్మంతు, మాజీ చైర్మన్లు సుధాకర్, నాగరాజు, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మాజీ కౌన్సిలర్లు రమేష్, వినోద్, మారుతి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల మధు సుదన్ రెడ్డి, నారాయణపేట మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కార్తీక్ రెడ్డి, అప్పిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు శరణప్ప, వెంకటప్ప, రాగ్య నాయక్, లక్ష్మయ్య గౌడ్, చిన్న నర్సప్ప, వినితమ్మ, వెంకటయ్య, తాహిర్ హుస్సేన్, రాజా రెడ్డి, శివకుమార్, బాలరాజు, మార్కెట్ సెక్రటరీ భారతీ, సూపర్వైజర్ లక్ష్మణ్, గొల్ల రవి, పళ్ళ అనిల్, వెంకటప్ప, పల్లి రవి, భైరంకొండ సాయి, ట్రేడర్ల సంఘం అధ్యక్షుడు సంగు, కార్యదర్శి రాఘవ రెడ్డి, షాపు యజమానులు కన్నా జగదీష్, ఆనంద్ లాహూటి, వేణు, రఘు ఇతర వర్తకులు, హమాలీలు, దడ్వాఇలు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగా అవకాశాలను సృష్టించుకోవాలి - డైరెక్టర్ జన శిక్షణ సంస్థన్ సుబ్బారెడ్డి




**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ మొదటి సంవత్సరము విద్యార్థిని విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.గాలెన్న ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థన్ స్వచంద సంస్థను సందర్శించారు. జన శిక్షణ సంస్థన్ డైరెక్టర్ గన్నోజి సుబ్బారెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల నుండి సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో జాయిన్ సమాజసేవ చేయాలనుకోవడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులకు, పాక్షిక నిరక్షరాస్యులకు, మధ్యలో చదువుఆపేసిన విద్యార్థులు టైలరింగ్, చాక్‌పీసుల తయారి, కొవ్వొత్తుల తయారీ, ఎలక్ట్రీషియన్, హౌస్ వైరింగ్ మొదలగు కోర్సులలో శిక్షణ ఇచ్చామని, కోర్సులు పూర్తి చేసుకున్నవారు స్వయం ఉపాధి పొందుతూన్నారని వివరించారు. ఎన్జీవోల స్థాపన, చట్టాలు, వాటి విధుల గురించి విద్యార్థులకు కులంకుశంగా వివరించారు. సోషల్ వర్క్ విద్యార్థులు సమాజంతో సత్సంబంధాలను పెంచుకొని కొత్త నైపుణ్యాలను నేర్చుకొని, ఉద్యోగా అవకాశలను సృష్టించుకోవాలని తెలిపారు.అనంతరం సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. గాలేన్న మాట్లాడుతూ,సోషల్ వర్క్ విద్యార్థులు సమాజంలోని అన్ని రకాల సంస్థలను సందర్శించడం ద్వారా సామాజిక విషయాలను లోతుగా అధ్యయనం చేయగల్గుతారని, సమాజాని కి ఆ విషయాలను చేర్చుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ డబ్లు మొదటి సంవత్సరం విద్యార్థులు భరత్ బాబు, ఆంజనేయులు పరుశరాముడు, శివ, రాకేష్, ప్రతాప్, వసంత, రేవతి, ఈశ్వరి, అఫ్రిన్ బేగం, శివ, సుధాకర్, హర్సిత, పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే క్షయ నిర్మూలన సాధ్యం

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలందరూ సహకరిస్తేనే క్షయ వ్యాధిని పూర్తిగా అంతం చేయడం సాధ్యమవుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ అన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఈదమ్మ గుడి మరియు రామాలయం సమీప ప్రాంతాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలు నిర్వహించారు. ఈదమ్మ గుడి వద్ద 112 మంది, రామాలయం సమీపంలో 82 మంది క్షయ వ్యాధి అనుమానితులకు ఎక్స్-రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ముందుగానే టిబి సోకే అవకాశం ఉన్న మద్యపానులు, ధూమపానులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, వయోవృద్ధులు, ప్రస్తుతం చికిత్స పొందుతున్న క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యుల జాబితాను సిద్ధం చేసి, శిబిరానికి హాజరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స అందిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని డీఎంహెచ్ఓ వివరించారు. క్షయ నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ భాగస్వాములుగా మారాలని జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. తదనంతరం క్షయ వ్యాధిగ్రస్తుల ఇళ్లకు వెళ్లి వారు తీసుకుంటున్న మందులను పరిశీలించి, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కిట్ వినియోగంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రఫిక్, వైద్యాధికారి డాక్టర్ వాణి, ఎంఎల్హెచ్పి కీర్తన, సిహెచ్వో మినహాజ్, ఎస్టీఎస్ శ్రీను, ఆరిఫ్, ఏఎన్ఎం సరస్వతి, జీజే కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డేగాని తండా సర్పంచిగా బాలు రాథోడ్ ప్రమాణస్వీకారం



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం బుడ్డేగాని తండా నూతన సర్పంచిగా ఎన్నికైన బాలు రాథోడ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఇట్టి ప్రమాణ స్వీకారోత్సవం గ్రామ పంచాయతీ ఆవరణం దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రత్యేక అధికారి వాసుదేవుడు గ్రామ సర్పంచ్ బాలు రాథోడ్ చేత, ఉప సర్పంచి జమున రాణి, వార్డ్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. అనంతరం సర్పంచి బాలు రాథోడ్, ఉపసర్పంచి జమున రాణి, వార్డు సభ్యులను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాబురావు, వార్డ్ సభ్యులు బధ్యానాయక్, మోహన్ నాయక్, లచ్చు నాయక్, విజయమ్మ, లక్ష్మణ్ నాయక్, మణెమ్మ, సక్రెమ్మ, గ్రామ పెద్దలు జయరాం నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్, రామ్ సింగ్ నాయక్, రాము నాయక్, హేమా నాయక్, బాసు నాయక్, సక్రా నాయక్, అఖిలపక్ష నాయకులు, తండా ప్రజలు తదితరులు పాల్గొనారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన సర్పంచ్ మని లింబ్యా నాయక్

### - పొలిమేర బండ తండలో సొంత నిధులతో బోరు వేయించిన వైనం



**బాలానగర్ సూర్య:** తాండవాసులదాహార్తిని తీర్చాలన్న సంకల్పంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ నేలబండ తండా సర్పంచ్ మని లింబ్యానాయక్ నిలబెట్టుకున్నారు, గెలిచిన అనంతరం పొలిమేర బండ తండాలో బోరు వేయిస్తానన్న హామీనిప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మని లింబ్య నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటర్ దేవుళ్ళకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని ఇచ్చిన హామీలతో పాటు నెల బండ తండా గ్రామపంచాయతీలో సిసి రోడ్ల ఏర్పాటు అండర్ డ్రైనేజీ వ్యవస్థ పాఠశాల అంగన్వాడి బలోపేతంతో పాటు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేసి నేల బండ తండాను ఆదర్శ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ మని లింబ్య నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్లో క్రైస్తవులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే సూచించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, తహసిల్దార్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, దున్న భాస్కర్, జంగయ్య, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, క్రైస్తవ సోదరులు, తదితరులు ఉన్నారు.

## గౌతమ్ మోడల్ హై స్కూల్ ఘనంగా స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్...రాజేందర్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం పెద్దచింతకుంట పరిధిలో ఉన్న లాల్ కోట క్రాస్ రోడ్ దగ్గర గౌతమ్ మోడల్ హై స్కూల్ లో బుధవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారు తయారు చేసినటువంటి ప్రయోగాలను ప్రదర్శించడం వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసినటువంటి ప్రయోగాలను చిన్నచింతకుంట మండల విద్యాధికారి మురళీకృష్ణ, ఎస్సై ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### - వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం
### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీ వేసిందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జీడిపల్లి, పంజుగుల, తుర్కలపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభత్సవ కార్యక్రమానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జీడిపల్లి గ్రామంలో సర్పంచు కెంచ ఆంజనేయులు ఆధ్వర్యంలో జీడిపల్లి నుండి ఎల్లికట్ట గ్రామం వరకు రెండు కోట్ల 80 లక్షలతో బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారు, అనంతరం యువజన భవనాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు ఎమ్మెల్యేకు వివరించారు, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా పంజుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ పరశురాములు, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, పంజుగుల నుండి తర్నికల్ వరకు మూడు కోట్ల 60 లక్షలతో బీటీ రోడ్డు, 65 లక్షలతో సిసి రోడ్డు, 15 లక్షలతో ఎస్సీ సబ్ ప్లాన్, పరులకు శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, 15 లక్షలతో ప్రభుత్వ పాఠశాల పునర్మాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, అదనంగా మరో 20 లక్షలు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు, పనులు త్వరితగతిన చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు, మినీ హెల్త్ సెంటర్ కు 5 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు, వాటర్ ట్యాంక్ మరమ్మతులకు రెండు లక్షలు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు, బీసీ కమ్యూనిటీ హాలుకు ఐదు లక్షలు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, గ్రామంలో బస్సులు ఆపడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు, వెంటనే ఎమ్మెల్యే కల్లకుర్తి డిపో మేనేజర్ సుభాషిని తో చరవాణిలో మాట్లాడి సమస్యను పరిష్కరించారు, అనంతరం తురకలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వంగూరి లతా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను, వివిధ అభివృద్ధి పనుల గురించి లతా శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తురకలపల్లి గ్రామంలో ఇటీవల దాదాపు 70 లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు, బీసీ కమిటీ హాలుకు ఐదు లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఏ గ్రామం చూసిన అభివృద్ధికి నోచుకోలేదని గత ఎమ్మెల్యేలు









ఏం చేశారని ఆయన ప్రశ్నించారు, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు చేరేలా కృషి చేయాలని తెలిపారు, గ్రామాల పర్యటనలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశించారు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు, మళ్లీ తప్పిదం జరగకుండా గ్రామాల పర్యటనలో అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు, గ్రామాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు, పదేళ్లు బిఆర్ఎస్ పాలలో ప్రజలకు దక్కింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అనంతరం తురకలపల్లి గ్రామంలో న్యాయవాది వెంకటరెడ్డి గ్రామపంచాయతీ లైటింగ్ కు 25 వేల రూపాయలు చెక్కు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామ సర్పంచు లతా శేఖర్ రెడ్డి కు అందజేశారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, తహసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట్ రాములు, పంచాయతీరాజ్ డిఈ బసవలింగం, ఆర్ డబ్ల్యు డిఈ సంధ్యారాణి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు హరీష్ రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ కంచ ఆంజనేయులు, జీడిపల్లి తండా సర్పంచి భీమ్లా నాయక్, పంజుగుల సర్పంచ్ పరశురాములు, తురకలపల్లి సర్పంచ్ లతా శేఖర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, లింగసాన్పల్లి సర్పంచ్ నరసింహారెడ్డి, తర్నికల్ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, శుద్ధకల్ సర్పంచ్ నాగార్జున గౌడ్, ఎలికట్ట మాజీ సర్పంచ్ రాకేష్, మార్కెట్ డైరెక్టర్ కొండల్, యువ నాయకులు రవి గౌడ్, దున్న భాస్కర్, జంగయ్య, పడకండి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ నుండి సర్పంచ్

### - మాజీ సర్పంచ్ నుండి ఉప సర్పంచ్ కు స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సీన్ రివర్స్

**లింగాల, మేజర్ న్యూస్:** స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయినా విచిత్రకరమైన ఫలితం చోటుచేసుకుంది. ఒక చోట తాజా మాజీ ఉప సర్పంచ్ కాస్తా సర్పంచ్ అవ్వగా మరో చోట తాజా మాజీ సర్పంచ్ కాస్తా ఉప సర్పంచ్ గా స్థానభ్రంశం చెందారు. 2019 స్థానిక పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని కొత్తచెరువు తండా బిఆర్ఎస్ ప్యానల్ నుండి మేజర్టీ స్థానాలు సాధించి కాట్రావత్ దేవి ఉప సర్పంచ్ గా ఎన్నికై ఈ ఐదేళ్ల కాలం పాటు కొనసాగారు. అనంతరం 2025 ఈ ఎన్నికల్లో మారిన సమీకరణాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కాట్రావత్ దేవి సర్పంచ్ గా ఎన్నికై బాధ్యతలను స్వీకరించారు. ఉపసర్పంచ్గా గ్రామఅభివృద్ధి పాటుపడిన తనపై నమ్మకంతో ప్రజలు అభివృద్ధి కి పట్టం కడుతూ ఉప సర్పంచ్ గా పనిచేసిన తానను ఈ ఎన్నికల సర్పంచ్ ఎన్నుకోవడం తన భాద్యత మరింత పెంచిందని సర్పంచ్ దేవి





అన్నారు. అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ పెంట 2019 ఎన్నికల్లో సర్పంచ్ బాల గురువయ్య ఏకగ్రీవంగా ఎన్నికై సర్పంచ్ గా కొనసాగారు. అనంతరం జరిగిన 2025 స్థానిక ఎన్నికల్లో అప్పాపూర్ పెంట ఎస్టి మహిళకు కేటాయించారు. నల్లమల్ల నల్లమల అటవీ ప్రాంతంలోని కృష్ణానది తీరాన గల ఈర్లపెంట చేపల వేటను నమ్ముకొని జీవనం సాగిస్తున్న నిమ్మల శివమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఏడవ వార్డు నుండి ఏకగ్రీవంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన తాజా మాజీ సర్పంచ్ బాల గుర్వయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏమాత్రం చదువుకొనని నిమ్మల శివమ్మ కు గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందించే విధంగా విద్యావంతుడైన తాజా మాజీ సర్పంచ్ బాల గుర్వయ్య ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పాపూర్ చెంచు పెంట పరిధిలోని వివిధ పెంటలలో వసతులు లేక చెంచు గిరిజనులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని, తాగుతున్నారని, అటవీ శాఖ అధికారుల నిబంధనతో ఇళ్ల నిర్మాణం చెప్పట్టకోలేని పరిస్థితి నెలకొనడంతో గుడిసెల్లో ఉంటున్నారని అన్నారు. ఎన్నుకున్నారు. గతంలో సర్పంచ్ గా పని చేసిన అనుభవంతో సర్పంచ్ శివమ్మ సహకారంతో చెంచు పెంటల్లో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా అదేవిదంగా విద్యా వైద్య,రవాణా, తాగు నీరు అందేవిధంగా కృషి చేస్తానని అన్నారు.

## ఐజ మండలంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాలి : ఎంపీడీవోకు బీజేపీ వినతి



**ఐజ సూర్యన్యూస్:** మండలంలో పెరిగిన జనాభా మరియు గ్రామ పంచాయతీల సంఖ్యకు అనుగుణంగా ఎంపీటీసీ స్థానాలను పెంచాలని బీజేపీ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నాటితో పోలిస్తే గత ఏడెనిమిది ఏళ్లలో మండలంలో జనాభా గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మండలంలో ఉన్న 16 ఎంపీటీసీ స్థానాలను 21కి పెంచాలని వారు కోరారు. ప్రస్తుతం రెండు మూడు గ్రామ పంచాయతీలను కలిపి ఒకే ఎంపీటీసీ స్థానంగా ఉంచడం వల్ల పరిపాలన కష్టతరమవుతోంది. ఒక గ్రామం నుండి మరో గ్రామానికి దూరం ఎక్కువగా ఉండటంవల్ల ప్రజలు తమ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకోలేక పోతున్నారు. ఎంపీటీసీ స్థానాల సంఖ్య పెంచడం వల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మేకల ఆంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వెంకటాపురం మహేష్, కురువ భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ఎగ్జిబిట్స్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** మంగళవారం గద్వాల బాలుర ప్రభుత్వ స్కూల్ లో జరిగిన 53వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు రాష్ట్ర స్థాయి ఎగ్జిబిట్స్‌కు ఎంపికైయ్యాయి. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన చుక్క లక్ష్మీప్రణీత, వంశిక విద్యార్థినిలను శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్పై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీరాములు,విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపాల్ ఎవి రత్నం, ఉపాధ్యాయుడు ఒసామా తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్య రంగాలు మెరుగుపడాలి

### - బీఆర్ఎస్ నాయకులు గోరి సతీష్



**పాలమూరు సూర్య న్యూస్:** విద్య వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని బిఆర్ఎస్ నాయకులు గోరి సతీష్ అన్నారు. బుధవారం మణికొండ గ్రామ ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు మెంబర్లు జంగం రాములు బొంగు నాగరాజు లతో కలిసి గ్రామంలోని పశు వైద్యశాలను, ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం పీహెచ్సీ సందర్శనకు వచ్చిన సందర్భంగా డాక్టర్ శరత్ వైద్య బృందంతో కలిసి ఉప సర్పంచి, వార్డు మెంబర్లకు, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోరి సతీష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రికి ఇన్వర్టర్, ఫిల్టర్ వాటర్ వసతిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బాలరాజు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### - క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం : ప్రిన్సిపాల్ యు.మహేందర్

**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బాల యేసు జన్మవృత్తాంతాన్ని ప్రతిబింబించే 'పశువుల పాక' అలంకరణ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేవదూతలు, పశువుల కాపరులు, మరియా మాత మరియు రాజుల వేషధారణలో విద్యార్థులు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని నాటికల రూపంలో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. క్రీస్తు శాంతి సందేశాన్ని చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు. మహేందర్ పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోకానికి వెలుగు తారగా వచ్చిన ఏసుక్రీస్తు బోధనలు సమస్త మానవాళికి ఎంతో ప్రాముఖ్యమని పేర్కొన్నారు. అక్షర ఉన్నత పాఠశాల ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా అన్ని సంస్కృతీ సాంప్రదాయాలను గౌరవిస్తుందని, విద్యార్థుల్లో ఇటువంటి సేవాభావాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### - అప్పాయిపల్లి సర్పంచ్ విజయ కృష్ణ





**లింగాల, మేజర్ న్యూస్:** ఆదివాసి గిరిజనులకు క్షేత్రస్థాయిలో జరగాల్సిన మేలు కల్పించాల్సిన హక్కుల కోసం ఆదివాసి ప్రాంతాల్లో పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ అన్నారు. బుధవారం అప్పాయిపల్లి గ్రామంలో చెంచు గిరిజనులకు పిసా చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ విజయ, కాంగ్రెస్ నాయకులు కృష్ణ దంపతులను చెంచు గిరిజనులతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన గిరిజనులకు పిసా చట్టం వరంగా మారిందని అన్నారు. గిరిజన సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణ దోహద పడేవిధంగా 1996 డిసెంబర్లో అమల్లోకి తెచ్చిన పీసా చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా వారి అభివృద్ధికి దోహదపడేలా 29 ఏళ్ల క్రితం రూపొందించిన ఈ చట్టం గిరిజనుల తలరాత మార్చిందన్నారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుసరించి వారి పద్ధతులకు సముచిత ప్రాధాన్యత ఈ చట్టం ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ చట్టం ద్వారా గ్రామ సభలకు విశేష అధికారాలను కల్పించిందన్నారు. ఈ చట్టంలో గ్రామసభ కీలకమని,చెంచు పెంటలు, ఏ కార్యక్రమాలు నిర్వహించాలన్న గ్రామ సభ తీర్మానం తప్పనిసరి అని గుర్తు చేశారు. గిరిజనుల సాంప్రదాయ హక్కులు, జీవనోపాధి, పరిపాలన వంటి కీలక అంశాలతో ముడిపడి ఉన్న ఈ చట్టం ఈ చట్టం అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించకుండా పకడ్బందీగా అమలు చేసినప్పుడే ఆదివాసులకు అన్ని రంగాలలో రాణించగలరని పలువురు అన్నారు. ఈకార్యక్రమములో ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు కాట్రాజు రాజు, ఇందిరాఎల్ల స్వామి, మూడవత్ కృష్ణ, సలేశ్వరం, పద్మ, నరేష్, రాము, చందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై సమీక్ష - రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ఖరీఫ్ 2025%-%26 సీజన్లో కొనసాగుతున్న వరి కొనుగోళ్లపై సంబంధిత లైన్ డిపార్ట్మెంట్లు (ప్రొక్యూరింగ్ ఏజెన్సీలు)తో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమావేశంలో మిల్లుల్లో వరిఅన్లోడింగ్ స్థితి, ఎంఎస్పీ చెల్లింపులు, ట్యాబ్ ఎంట్రీలు, పిసిఎస్ ఏపీ నమోదు, బోనస్ చెల్లింపుల వివరాలు మరియు రబీ 2024%-%25కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీలను సమీక్షించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే వేగవంతం చేయాలని, కొనుగోళ్లు మరియు ఆన్లైన్ ఎంట్రీల మధ్య ఉన్న గ్యాప్ను మూడు (3) రోజుల్లో తగ్గించాలని ప్రొక్యూరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. ప్రస్తుతం కొనుగోలు చివరి దశలో ఉన్నందున, ఎటువంటి ప్రతికూల ఫిర్యాదులు రాకుండా అన్ని సంబంధిత శాఖలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పి సి ఎస్ ఎ పి పోర్టల్లో అవసరమైన పత్రాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఎఫ్ సి ఐ గోదాముల్లో తగినంత స్థలం అందుబాటులో ఉన్నందున, పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం వరకు మొత్తం 1,21,577 మెట్రిక్ టన్నులు వరి 23,451 మంది రైతుల నుండి కొనుగోలు చేయబడింది. దీనికి సంబంధించిన మొత్తం విలువ సుమారు రూ. 290 కోట్లు కాగా, 20,288 మంది రైతులకు రూ. 251 కోట్లు ఎంఎస్పీగా చెల్లించబడింది. మిగిలిన రూ. 40 కోట్లు కూడా సమీప రోజుల్లో మిగతా రైతులకు విడుదల చేయనున్నారు. అలాగే, మొత్తం రూ. 32 కోట్ల బోనస్లోగా 7,971 మంది రైతులకు రూ. 21.95 కోట్లు ఇప్పటికే చెల్లించబడగా, మిగిలిన 4,068 మంది రైతులకు రూ. 10.15 కోట్లు బోనస్ను త్వరలోనే విడుదల చేయనున్నారని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డిఎంసిఎస్, డిసిఎస్ఓ, డిఆర్డిఓ, డిసిఓ, డీఈవో, డిఎంఓ, డ్యూటీలు మరియు మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరువడం జరిగింది.

## సౌత్ జోన్ అథ్లెట్ పోటీల్లో పియు సత్తా చాటాలి-వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియు క్రీడలు సూర్య న్యూస్ :** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ మహిళల అథ్లెటిక్స్ టీంను బుధవారం ఎంపిక చేసినట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై శ్రీనివాసులు తెలిపారు.పోటీలను ప్రారంభించడానికి అతిథిగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై క్రీడలను ప్రారంభించినారు. యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ ట్రాక్ ఉండడంవల్ల క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే ఇతర క్రీడా సదుపాయాలను వినియోగించుకుని క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలవాలని పాలమూరు యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలను ముందుకు తీసుకుపోవాలని క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఎంపికైన క్రీడాకారులు రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ కర్ణాటక, బెంగుళూరు లో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ వెళ్తుందని తెలిపారు .టోర్నమెంట్ 12 జనవరి నుండి 16 జనవరి 2026 వరకు జరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్ కోచ్ సునీల్ కుమార్, ఉమెన్స్ సెలక్షన్ ఇంచార్జ్ రజిని, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ రెడ్డి, వినీత్, రెహమాన్ హరిప్రసాద్, మరియు క్రీడా సిబ్బంది మన్యం తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపికలు పాలమూరు యూనివర్సిటీ సింథటిక్ అథెటిక్ ట్రాక్లో జరిగాయని తెలిపారు.

## ఈ నెల27న నాగర్ కర్నూల్ లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం. ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతారామస్వామి దేవాలయంలో ఈనెల 27న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వారి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న ఉదయం 11 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం మహోత్సవం వైభవంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

## 2026 నాగర్ కర్నూల్ జిల్లా, డివిజన్ నూతన కమిటీలు ఎన్నిక

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా, నిర్వహిస్తూన్న సేవాకార్యక్రమాల డివిజన్ నూతన కమిటీలను బుధవారంఎన్నుకోవడం జరిగింది. .జిల్లా అధ్యక్షులు: నాగం చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి: చిగుళ్ల రమణ కుమార్, జిల్లా కోశాధికారి ఖాజా నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీ డివిజన్ అధ్యక్షులు గా %బా%. కోదండ రాములు డివిజన్ ప్రధాన కార్యదర్శి: నర్సింహులు కోశాధికారి:%=%. సురేందర్ ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్, డాక్టర్ లక్ష్మణ్ నర్సినిదత్తాత్రేయులు రాష్ట్ర కోశాధికారి పరమేశ్వర్, దర్శి రాజయ్య %నిజా% ప్రసాద్ కందూరు లక్ష్మణ స్వామి,సంబు శ్రీను ,గుడిపల్లి నిరంజన్, కూనరవికుమార్, జాఫర్ కరుణాకర్ రెడ్డి ఎస్ పాండు ప్రదీప్ రిటైర్డ్ జిహెచ్ఎంలు పాండురంగయ్య, వెంకట్ శెట్టి సంజీవయ్య గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎస్బిఐలో బ్యాంక్ లాకర్ సౌకర్యం..

**వెల్దండ. సూర్యన్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో లాకర్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని బ్యాంకు మేనేజర్ దేవేందర్ పవర్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు మీడియం గ్రేడ్ లాకర్ సౌకర్యము అందుబాటులోకి వచ్చిందని లాకర్లో మీ వ్యక్తిగత వస్తువులు డాక్యుమెంట్స్ లాకర్ లో జాగ్రత్తగా భద్రపరుచుకోవచ్చని లాకర్ సౌకర్యం పొందే ఖాతాదారులు ఒక సంవత్సరానికి 3540 వారి వద్ద నుండి వసూలు చేయబడతాయని ఇట్టి సదవకాశాన్ని ఖాతాదారులు వినియోగించుకోవాలని అన్నారు.



# సర్పంచ్ గా అదృష్టం కలిసొచ్చిన వేళ

## ముగ్గురు పిల్లల నిబంధన సడలింపు అభ్యర్థులకు ఒక వరం









**లింగాల, మేజర్ న్యూస్:** సర్పంచ్ కావాలనే కల ఉన్నవాళ్ళుకు ముగ్గురు కంటే ఎక్కువ సంతానం నిభందన శాపంగా ఉండేది దాంతో పోటీ చేయలేక సర్పంచ్ కావాలనే కోరిక ఇంతకాలం నెరవేర కుండా పోయింది.ఈ స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం సంతాన నిబంధనను తొలగించడం ఒక వరంగా మారింది.2025 స్థానిక సంస్థల ఎన్నిక పోటీల్లో పోటీ చేసేందుకు ముగ్గురు పిల్లల నిబంధనలను ప్రభుత్వం సడలించడంతో సర్పంచ్ కావాలన్న పలువురి కల నేరవేరింది. గతంలో ఉన్న నిబంధనలతో ఎన్నికల బరిలో నిలువలేక తమ ఆసక్తిని చంపుకుంటూ వచ్చారు. సంతాన పరిమితిని సడలించడంత అభ్యర్థులకు ఓ వరంలా మారింది. ఈ క్రమంలో లింగాల మండలంలోని అప్పాపూర్ పెంట,అవుసలికుంట, మగ్దుంపూర్ ,పద్మన్న పల్లి తదితర గ్రామాలకు చెందిన ఆభ్యర్థులు సర్పంచ్ బరిలో నిలిచి విజయం సాధించారు. జీవితంలో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని భావించిన తమకు నిబంధన తొలగించడంతో ఎన్నికల్లో పోటీ చేసే భాగ్యం లభించిందని విజయం సాధించిన అప్పాపూర్ పెంట సర్పంచ్ నిమ్మల శివమ్మ, అవుసలి కుంట సర్పంచ్ కొడావత్ మంగమ్మ, మగ్దూంపూర్ సర్పంచ్ పెరుమాండ్ల పార్వతమ్మ, పద్మన్నపల్లి సర్పంచ్ నేనావత్ శంకర్ అన్నారు. గ్రామానికి సర్పంచ్ కావాకన్న చిరకాలవాంఛ ప్రభుత్వ నిర్ణయంతో నెరవేరిందని సంతోషం వెలిబుచ్చారు.

## పశువుల ఆరోగ్యమే రైతు సంపద. సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్.

- పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం.
- గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ.
- రైతులు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలి.

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల గ్రామ చిన్నకొత్తపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నట్టల నివారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్ పశు వులకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి కీలకమని పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు, పశువులకు నట్టల వల్ల అనేక రోగాలు వ్యాపిస్తాయని, వాటిని నివారించేందుకు రైతులందరూ తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సు కో వా ల ని సూచించారు.కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కరుణాకర్ రెడ్డి పశువులకు నట్టల నివారణ మందుల ఉపయోగం, వాటి వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతమ్మ, సత్యం, మాజీ ఎంపీటీసీ సుజువాన్ రావు, మాజీ ఉపసర్పంచి యాటగిరి రాజమౌళి, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## క్రికెట్ క్రీడాకారులను అభినందించిన డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**పాలమూరు సూర్య న్యూస్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్టిక్ క్రికెట్ లీగ్ ను బుధవారం డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ సందర్శించి ఆటను తిలకించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర సాధన తోనే విజయం లభిస్తుందని, క్రీడా పటిమతో ముందుకు సాగాలని, క్రికెట్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ క్రీడాకారునికి రెండు వేల రూపాయలు నగదు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, డిసిసి ఉ పా ధ్య క్షు లు చంద్రకుమార్ గౌడ్ బెక్కరి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎంపీ ప్రవీణ్, కుమార్ బా ల స్వా మి , చ ం ద ు యాదవ్, రియాజ్, ఎండి సి ఏ ప్రతినిధులు సురేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఈ నెల 21న మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల సర్వ విద్యార్థినులు టీ. అవంతి ఫిజికల్ డైరెక్టర్, కె. సంగీత, ఎం. రేవతి, ఎల్. మౌనిక, సి. శ్రీ వర్షిని, కె. హారిక, ఎం. చామంతి, టి. తేజశ్రీ పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి 8 మంది విద్యార్థినులు, రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ. అవంతి తెలిపారు.రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన బాలికలకు ఈనెల 24న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి మెడల్స్ ,సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన బాలికలు ఈనెల 26 నుండి 29 వరకు వరంగల్ జిల్లా పర్వతగిరి లో జరుగు క్రీడల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ టి. అవంతి తెలిపారు. అలాగే ఈ నెల 14, 15 తేదీలలో రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో జరిగిన జూనియర్ రింగ్ బాల్ పోటీలలో పాఠశాల బాలికలు కె .అంజలి, పి. ప్రణిత, వై. దివ్యశ్రీ, జి. ఐశ్వర్య పాల్గొన్న వారికి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మెడల్స్ ,సర్టిఫికెట్స్ అందజేసి , అభినందించినట్లు పిడి టి.



అవంతి తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలను, అందుకు కృషిచేసిన పాఠశాల పిడి టి. అవంతి ని పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ఇంగ్లీష్ లెక్చరర్ ఝాన్సీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అభినందించారు.

## ట్రైనీ డిటీగా పిబి శివ నియామకం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్ గా పిబి శివ కుమార్ ఈ నెల 15 సోమవారం జాయినింగ్ అయ్యారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 లో డిప్యూటీ తహశీల్దార్ గా ఎంపికై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కృష్ణ మండల తహశీల్దార్ కార్యాలయంలో జీపీటీ శిక్షణ లో భాగంగా శిక్షణ డిప్యూటీ తహశీల్దార్ గా నియమించినట్లు పేర్కొన్నారు. సుమారు 24 రోజులు కృష్ణా మండలంలోని శిక్షణలో పాల్గొంటారు. ముఖ్యంగా కార్యాలయంలో రెవెన్యూ చట్టాలు, భూమి రికార్డులు, క్షేత్ర స్థాయి విధులు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించనున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత భూ సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తన్నని శిక్షణ డిప్యూటీ తహశీల్దార్ పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని ఉజ్జెల్లి గ్రామంలో గంగ తాయమ్మ బుధవారం అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి కమ్మరి బాలరాజ్ అక్కడికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన స్థానికలో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబానికి మంటి ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఇచ్చిన హామీ మేరకు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు అందించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వాకిటి రాజు, కనకరాజు, బస్వారాజ్, సుతారి రవి, బొప్పాలి వెంకటేష్, బంగి శేఖర్,కోటికే వెంకటేష్, మాదిగ బుడ్డప్ప, ములింటి హన్మంత్,ఏదేపల్లి ఆంజనేయులు, బల్ల బీమేష్, మహేందర్, సకాలి రాజు,మేకల వెంకటేష్, కళ శివరాజ్,ఓబిలేష్, మేకల అంజి, బైని మహేందర్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్,సహాయ న్యాయవాదులు గా నందు,కుర్మన్న



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా జి.రఘువీర్ యాదవ్,సహాయ న్యాయవాదులు గా నందు నామాజీ , కర్మన్న గౌడ్ ను నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖా ఉత్తర్వులు జారీ చేసింది.తనను కేంద్ర ప్రభుత్వం న్యాయవాదిగా ,సహాయ న్యాయవాదులు గా నియమించడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .రామచందర్ రావు పార్లమెంట్ సభ్యురాలు, డీకే అరుణమ్మ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ,రాష్ట్ర నాయకులు రతంగ్ పాండురెడ్డి, కొండయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీ సత్యంయాదవ్‌లకు రఘువీర్, నందువనామా జీ, కుర్మన్న కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ వాల్యా నాయక్...



**బాలానగర్ సూర్య :** మండల పరిధిలోని గుండ్యా తండా నివాసి మోగావత్ చాంప్లీ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బిల్డింగ్ తండా సర్పంచ్ పాల్యావత్ వాల్యా నాయక్ మంగళవారం తండకు చేరుకొని మృతుని కుటుంబానికి ప్రాగడ సానుభూతిని తెలుపుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి మృతురాలి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాల్యానాయక్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నానని మృతున్ని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వాల్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి. సోమ్లా నాయక్ పి. బుజ్జి, పి. రాము నాయక్, పి. చందర్ నాయక్, పి. మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



**గండీడ్ మేజర్‌న్యూస్:** మేకలకు,గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని గండీడ్ మండల పశు వైద్య అధికారి నరేందర్ యాదవ్ అన్నారు. బుధవారం బల్సూర్ గొండ,లింగాయ పల్లి,పెద్ద వార్వాల్, కొండ్రెడ్డిపల్లి గ్రామాలలో గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా పశువులు ఆరోగ్యంగా ఉంటాయని వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బల్సూర్ గొండ సర్పంచ్ ఖాజామైనోద్దీన్, కొండ్రెడ్డిపల్లి సర్పంచ్ సుజాత, పెద్దవార్వాల్ సర్పంచ్ వీరన్న,కొండ్రెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ జంగిల్ల భీమయ్య,లింగాయపల్లి శ్రీనివాస్ రెడ్డి,పశు వైద్య సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## చిన్నముదురులో గొర్రెలు మేకల నట్టల వ్యాధి నివారణ శిబిరం. కలెక్టర్ బాదావత్ సంతోష్





**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో బుధవారం శిబిరం ద్వారా ఏర్పాటు చేసిన గొర్రెలు మేకలకు నట్టల వ్యాధి నివారణ మందులు తాపడం చేపట్టారు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శిబిరాన్ని ప్రారంభించారు జిల్లా వ్యాప్తంగా 11 లక్షల పైగా జీవాలకు నటల వ్యాధి నివారణ మందులు తాపి వాటి ఎదుగుదలకు దోహదం పడాలని అధికారులను ఆదేశించారు, ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా నిర్వహిస్తున్న సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు, రైతులకు వివిధ అంశాలు వివరించారు, కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి జ్ఞాన శేఖర్, పశువైద్యాధికారి డాక్టర్ మధు, సర్పంచి రుక్సానా బేగం, పశువైద్య సిబ్బంది కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ సేవలు మరువలేనివి - డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్





**పాలమూరు సూర్య న్యూస్:** మాజీ కేంద్రమంత్రి డాక్టర్ మల్లికార్జున్ సమాజానికి అందించిన సేవలు మరువలేనివని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జిల్లా కేంద్రంలోని మల్లికార్జున్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిసిసి కార్యాలయంలోనూ మల్లికార్జున చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశయ సాధన కోసం కృషి చేసిన మల్లికార్జున్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, కుమారుడు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్ , నారాయణపేట డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ గోనెల శ్రీను పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యూత్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం.. జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పతమ్మ..



**సూర్య ఉండవల్లి న్యూస్ :** రైతులు అధైర్య పడవద్దని పత్తిని మొక్కజొన్నలను పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జోగులాంబ గద్వాల జిల్లా అధికారి పుష్పతమ్మ తెలిపారు. బుధవారం.44వ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్లును సందర్శించారు. అక్కడ రైతుల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి. పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు. నాణ్యత ప్రమాణాలు బట్టి రైతుకు భారత పత్తి సంస్థ ఆధ్వర్యంలో. గిట్టుబాటు ధర రైతుకు కల్పిస్తున్నట్లు వాడు తెలిపారు. రైతులు స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి డిసెంబర్ 26 వరకు అవకాశం ఉందని. రైతులు సద్విని చేసుకోవాలని వాదుకోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిన్న చిన్న సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో సొమ్ము ఖాతాలో జమ చేస్తున్నట్లు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. సుమారు 50 మంది రైతులకు పత్తి వాహనాలను కొనుగోలు చేస్తున్నట్లు సీసీఐ అధికారులు వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కిసాన్ యాప్ ద్వారా వచ్చిన రైతులకు మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సీసీఐ అధికారులు రాహేలు మార్కెటింగ్ శాఖ సిబ్బంది సంపత్ కుమార్ ఆపరేటర్లు రైతులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి... అభంగ పట్టణం సర్పంచ్ సిర్ర వంశీ



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అభంగ పట్టణం గ్రామంలో గ్రామ సర్పంచ్ సిర్ర వంశీ బుధ వారం నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంశీ మాట్లాడుతూ గ్రామంలోని గొర్రెల, మేకల యజమానులు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఈ కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ వంశీ సూచించారు. మండల పశు వైద్య శాఖ అధికారులు గొర్రెల, మేకల పెంపకం దారుల ఇంటి దగ్గరికి వచ్చి నట్టల నివారణ మందులను తాపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గొర్రెల, మేకల పెంపకం దారుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజమణి చంద్రయ్య, అభంగపట్నం పశు వైద్య శాఖ లైవ్ స్టాక్ అధికారి జయప్రద, గొర్ల సంఘం అధ్యక్షులు సాయిలు, గోపాలమిత్ర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**పాలమూరు సూర్య న్యూస్:** మాజీ కేంద్రమంత్రి డాక్టర్ మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మల్లికార్జున సతీమణి భాగ్యలక్ష్మి కుమారుడు మల్లికార్జున్ తో కలిసి బుధవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ రెడ్ క్రాస్ అనాధ ఆశ్రమం విద్యార్థులకు పండ్లు పంపిణీ తో పాటు ఆర్థిక సహాయం అందజేశారు.గొప్ప మహనీయుడు మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా అనాధ పిల్లలకు సేవలందించేందుకు వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు సేవలందించేందుకు ముందు వరుసలో ఉంటామని, శ్రద్ధగా చదువుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్గౌడ్, నారాయణపేట డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ గోనెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అజ్మత్ అలీ, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు శేఖర్ నాయక్,లింగం నాయక్, ఆంజనేయులు, ప్రదీప్ కుమార్, సుధాకర్ రెడ్డి, బాలస్వామి, షబ్బీర్, రషీద్ ఖాన్,గోపాల్ యాదవ్,చందు యాదవ్, శివకుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## దర్గాలు హిందూ ముస్లింల ఐక్యత చిహ్నాలు

### - ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్



**పాలమూరు సూర్య న్యూస్:** దర్గాలు దేవాలయాలు హిందూ ముస్లింలకు ఐక్యత చిహ్నాలు అని ఆల్ మెవ రాష్ట్రఅధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్ అభిప్రాయ పడ్డారు. మంగళవారం ఆయన మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ షా సాహెబ్ మజ్జూబ్ (ర.అ.) వారి 87వ ఉర్సు షరీఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.హజరత్ అబ్దుల్ ఖాదర్ షా సాహెబ్ గారిదర్గాను వారి మనవడు ఆల్ హజ్ సయ్యద్ షా మహమ్మద్ అబ్దుల్ జమీర్ సాహెబ్అభివృద్ధి పరచడం హర్షదాయకం అన్నారు. అనంతరం దర్గాకు చాదర్ సమర్పించి, సమాజ అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమం కోసం దువా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నిజాముద్దీన్ , షేక్ హబీబ్ ఉద్యోగ సంఘ నాయకులు ఏం డీ హాజీ ఎం.డి. మజహర్ సాహెబ్, మిర్జా మునీర్ బేగ్ పాల్గొన్నారు.

## టెక్నాలజీతో పోలీసింగ్కు బలం

### మెగా రివార్డు మేళాలో జిల్లా సిబ్బందికి పురస్కారాలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** పోలీస్ శాఖలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమర్థవం తమైన సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో హైదరాబాద్ లకిడి కాపుల్లోని డీజీపీ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన మెగా రివార్డు మేళా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వివి. శ్రీనివాస రావు చేతులమీదుగా నారాయణపేట జిల్లా పోలీస్ విభాగానికి చెందిన టెక్నికల్ సిబ్బందికి రివార్డులు అంద జేయడం జరిగింది. నారాయ ణపేట జిల్లాలో ఐటీ సెల్ కోఆర్డినేటర్గా పనిచేస్తూ సీసీటీఎన్ఎస్, ఆన్లైన్ డేటా అప్డేషన్లలో విశేష ప్రతిభ కనబరిచిన ఐటీ కోర్ టీమ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సభ్యులు మహేష్, అలాగే టెక్ టీమ్ సభ్యులు నీలయ్య గౌడ్ మాగనూర్ పోలీస్ స్టేషన్, వినయ్ కుమార్, ధన్వాడ పోలీస్ స్టేషన్ లకు చెందిన కానిస్టేబుల్ లను ఈ సందర్భంగా ప్రత్యేక రివార్డులు అందజేశారు. సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ వ్యవస్థలో డేటా ఖచ్చితత్వం, వేగవంతమైన అప్డేషన్, సాంకేతిక సమస్యల పరిష్కారంలో వీరి పనితీరు అత్యంత ప్రశంసనీయం కావడంతో ఈ గుర్తింపు లభించిందని అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ పోలీసింగ్ దిశగా నారాయ ణపేట జిల్లా పోలీస్ విభాగం చూపిస్తున్న కృషి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలు స్తోందని, టెక్నాలజీని సమ ర్థంగా వినియోగించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఈ రివా ర్డులు స్పష్టంగా చాటిచెబు తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రివార్డు పొందిన సిబ్బందిని హృదయ పూర్వకంగా అభినందిస్తూ, ఇలాంటి కృషి నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షిం చారు. అలాగే ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, పోలీస్ శాఖ ఆధునీకరణకు మరింత ఊతమిస్తాయని తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బండ్ల జ్యోతి



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి బుధవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు, చక్రధర్ రెడ్డి, నరేందర్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు మానసిక స్థైర్యంతో ముందుకు సాగాలి

### - దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది,

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్ , ప్రతినిధి సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో జిల్లా సంక్షేమ మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాగాఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు వివిధ క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ %ూా%. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్యం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగులకు సంబంధించిన పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న నూతన సంవత్సరంలో ప్రతి నెలలో ఒకరోజు దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇల్లు, ఇతర సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అన్ని సంక్షేమ గురుకులాల్లో దివ్యాంగుల పిల్లలకు గురుకులాల ప్రవేశాలకు మొదటి ప్రాధాన్యత చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. దివ్యాంగులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అధికారుల, తన, దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. దివ్యాంగుల హక్కుల చట్టాలు, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లాలో అలిమ్కో (%ూూ×వీజూ%) సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం సహాయక పరికరాల పంపిణీకి సంబంధించి ప్రత్యేక క్యాంపులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ క్యాంపుల ద్వారా దివ్యాంగులకు అవసరమైన ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, ఇతర సహాయక పరికరాలు అందించామని వివరించారు. అలాగే జిల్లాలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించి, వారిని స్వావలంబన దిశగా తీసుకువెళ్లడం జరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టి, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. దివ్యాంగ సంక్షేమ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, పలువురు దివ్యంగానాయకులు మాట్లాడుతూ.... ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సదా అవకాశాలను హక్కులను పరిరక్షించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అందుకు జిల్లా కలెక్టర్ సనుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల క్రీడల్లో భాగంగా దివ్యాంగులైన బాలబాలికలు అలాగే మహిళలు, పురుషులకు నాలుగు కేటగిరీలలో షాట్ పుట్, రన్నింగ్, చెస్ పోటీలు, బధిర, వినికిడి లోపం ఉన్న వారికి షాట్ పుట్ జావలిన్ త్రో, రన్నింగ్, అలాగే మేధో వైకల్యం ఉన్న వారికి షాట్ పుట్, రన్నింగ్, చెస్ క్రీడల్లో ప్రతిభ చూపి గెలుపొందిన దివ్యాంగ క్రీడాకారులకు ఆయా క్రీడల్లో వారీగా ప్రథమ ద్వితీయ బహుమతులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, కార్యదర్శి పరశురాములు నాయకులు శ్యామ్, నవీన్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, కురుమయ్య, కొడవాత్ రవి, శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ గ్రామ ఉపసర్పంచ్కు కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు ఘన సన్మానం.

### - కాంగ్రెస్ విజయానికి గుర్తింపు ప్రజాప్రతినిధుల సత్కారం.

### - ప్రజాసేవలో ముందుండే నాయకులకు గౌరవం.

### - గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి. శివ రాజేశ్వరరావు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామ నూతన ఉపసర్పంచ్ కద్తాల బాలీశ్వరమ్మను బుధవారం కాంగ్రెస్ నాయకులు శివ రాజేశ్వరరావు ఘనంగా సన్మానించారు. సాతాపూర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన ప్రజాప్రతినిధులను స్వహస్తాలతో శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సర్పంచ్, ఉపసర్పంచ్లు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ రాజేశ్వరరావుతో పాటు సాతాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కద్తాల బాలేశ్వరమ్మ, వార్డు సభ్యులు సారాయి మల్లేష్, బోడోల వరలక్ష్మి, సింగారం కృష్ణ, ఊరకొండ ఈశ్వరమ్మ, ఏటూరి కురుమయ్య, కుందేళ్ళ మల్లేష్, దౌడ అనూష, మాజీ సర్పంచ్ కుందేళ్ళ పద్మమ్మ, పరశురాముడు, కోళ్ల సత్యనారాయణ, గువ్వల జైలమ్మ, మాజీ ఎంపీటీసీలు వడ్డే వెంకటయ్య, నారాయణరావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపాలరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు దవుడ, యూత్ కాంగ్రెస్, జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, యూత్ కాంగ్రెస్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ సారాయి శివ చైతన్య, నాయకులు బోయ కురుమయ్య, రాజు, రవి, వెంకటేశ్వరరావు, కుసుమకరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవలకు గుర్తింపు సీసీ శరబందకు ఉత్తమ అవార్డు.

### - ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సీసీ సురబందకు ప్రభుత్వ అవార్డు.

### - నిజమైన సేవలకు గౌరవం సీసీ బచ్చలకూర శరబందకు సత్కారం

### - చివరి శ్వాస వరకు దివ్యాంగులకు సేవలందిస్తా.సీసీ బచ్చలకూర శరబంద.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** దివ్యాంగులకు నిరంతరం సేవలందిస్తూ విశేష కృషి చేసినందుకు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్గా విధులు నిర్వహిస్తున్న సీసీ బచ్చలకూర శరబందకు ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డు లభించింది. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును బుధవారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీసీ బచ్చలకూర శరబంద మాట్లాడుతూ తనకు ఈ అవార్డును ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, మండలంలోని దివ్యాంగులకు తన చివరి శ్వాస వరకు సేవలందిస్తానని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని కోరారు. దివ్యాంగులు, వికలాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.సీసీ శరబందకు ఉత్తమ అవార్డు లభించడంపై మండలంలోని దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు. అలాగే మండల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ నిజమైన సేవకులను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించడం శుభపరిణామమని అభినందించారు.

## రోడ్డు పనులకు భూమి పూజ



**వెల్దండ సూర్య న్యూస్ :** మండల కేంద్రం నుండి చారగొండ మండలం సిరిసనగండ్ల వరకు రెండు వరుసల బీటీ రోడ్డు విస్తరణలో భాగంగా గురువారం మండల కేంద్ర సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నుంచి హైదరాబాద్. శ్రీశైలం జాతీయ రహదారి వరకు రెండు వరుసల రహదారి విస్తరణకు నిర్మాణ పనులతో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులకు స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్. భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ. వార్డు సభ్యులు. బాదేపల్లి. రమేష్. పిల్లి. దేవేందర్. నాయకులు. కృష్ణ ముదిరాజ్. కృష్ణారెడ్డి. పంచాయతీ కార్యదర్శి. గిరి. రాజు.తదితరులు పాల్గొన్నారు

## మిత్ర ఫౌండేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో బుధవారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను మున్సిపల్ కార్మికుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్లో ప్రజలకు అవసరమైన సమాచారం, అత్యవసర ఫోన్ నంబర్లు పొందుపరచడం జరిగిందని తెలిపారు, కార్మికుల సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ నేత తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్ నేత, మున్సిపల్ కార్మికులు, మిత్ర సభ్యులు రవుఫ్, వెంకటేశ్, రమేష్, కార్తిక్, తరుణ్, శ్రీకాంత్ గౌడ్, మల్లేష్, జిలానీ, నర్సింహ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హక్కును హరించే బిల్లును ఉపసంహరించుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఉద్దేశంతో పార్లమెంటులో ప్రవేశపెట్టిన జి%-%రామ్%-%జి బిల్లు గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పునుంతల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ప్లాకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టం కేవలం ఒక పథకం కాదని, గ్రామీణ పేదల బతుకుదెరువు అని అన్నారు. ఈ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నం పేదల జీవన హక్కులపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు."ఉపాధి పని మన హక్కు%ౌ% ఉపాధి మన బతుకు" అని పేర్కొంటూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసే ఏ ప్రయత్నాన్నైనా దేశవ్యాప్తంగా ఉద్యమాలతో తిప్పికొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలీ సంఘం నాయకులు ఎండి. జాంగిర్, వెంకటయ్య, ఆలూరి అంకులు, బాలకృష్ణతో పాటు పలువురు యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం.



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో నిర్మిస్తున్న శ్రీకృష్ణ దేవాలయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ. 5 లక్షలు విరాళం అందజేశారు. అదేవిధంగా లాలు యాదవ్ ఒక లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, యాదవ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## కోనాపూర్ లో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

### - గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.

### - క్యామ మంజుల పరశురాములు

**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని కోనాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన క్యామ మంజుల పరశురాములు గెలిచిన వెంటనే గ్రామంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. మంగళవారం నుండి గ్రామంలోని వార్డులలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు చెత్తను జెసిబి తో తొలగించి



పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తూ గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తానన్నారు.

## భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం ..

### కలెక్టర్ విజయేందిర బోయి

**కోయిలకొండ సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన కోయిల్ కొండ తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ విజయేందిర తనిఖీ చేశారు. భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో నున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆమె అదేశించారు. మీ-సేవ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు సక్రమంగా ఉన్నాయా, దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా జరుగుతున్నదా అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన రైతులు, విద్యార్థులు, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులను కార్యాలయాలకు రప్పించవద్దని, అధికారులను అదేశించారు. ముఖ్యంగా ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి అర్హులైన వారికి ధృవీకరణ పత్రాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. కార్యాలయాల పనితీరును మరింత మెరుగుపరచి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో'తాహా శీల్దార్ రాజ గణేష్, గీర్దవర్లు గౌరీ శంకర్, రాఘవేంద్రరావు తదితరు లు పాల్గొన్నారు.

## ఐజలో వీధి కుక్కల స్వైరవిహారం: ఆరేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు

**ఐజ సూర్య న్యూస్ :** ఐజ పట్టణంలో వీధి కుక్కలు మరోసారి పంజా విసిరాయి. బుధవారం పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ సమీపంలో ఆడుకుంటున్న ఓ బాలుడిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఘటన వివరాల్లోకి వెళ్తే స్థానిక ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో నివసించే ఆరేళ్ల సుబ్బారాయుడు అనే బాలుడు తన తోటి పిల్లలతో కలిసి ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో ఒక్కసారిగా వచ్చిన



వీధి కుక్క బాలుడిపై దాడికి దిగింది. బాలుడి కేకలు విన్న స్థానికులు వెంటనే స్పందించి, కుక్కను తరిమివేసి బాలుడిని కాపాడారు. రక్తసిక్తమైన బాలుడు సుబ్బారాయుడిని కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు బాలుడికి ప్రథమ చికిత్స అందించారు. అయితే, గాయాలు లోతుగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బాలుడిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించాలని డాక్టర్లు సూచించారు. దీంతో తల్లిదండ్రులు బాలుడిని గద్వాలకు తీసుకెళ్లారు. పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ముకురాలలో చోరీ కేసు నమోదు.

### ఎస్సై మాధవరెడ్డి.

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామానికి చెందిన హనుమంతు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో బీరువా తాళం పగలగొట్టి 1.5 తులాల బంగారు ఆభరణాలు, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నరేందర్ ఇంట్లో 10 వేల రూపాయలు నగదు, వెండి ఆభరణాలు దొంగిలించారని బుధవారం ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## సమాజ సేవలో పోలీసుల పాత్ర అమోఘం

### శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం



లింగాల,మేజర్ న్యూస్ : సమాజ సేవలో పోలీసుల పాత్ర అమోఘమని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు గ్రామపంచాయతీ తరఫున అన్ని సహాయ సహకారాలు అందజేస్తామని శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం, ఉప సర్పంచ్ రేనయ్య అన్నారు. బుధవారం లింగాల పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సైను సన్మానించారు. ఈసందర్బంగా పోలీస్ శాఖ అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, సైబర్ క్రైమ్ నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజ నిర్మాణం, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గూర్చి ఎస్సై వివరించారు. సమాజంలో శాంతిభద్రతల ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాల్లో శాంతిభద్రతను క్షమించకుండా సర్పంచులు, వార్డు సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

**వెల్దండ. సూర్య న్యూస్.** మండల పరిధిలోని రచూర్ గ్రామానికి చెందిన మల్లోజు అనిల్ కుమార్. అనారోగ్యంతో మృతి చెందాడు బుధవారం విషయం తెలుసుకున్న స్థానిక వార్డు సభ్యులు



పడకండి వెంకటేష్. కొంగండ్ల జగదీష్. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో. వార్డు సభ్యులు గణేష్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన యంపి,డీకే అరుణ



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మాధ్వార్ గ్రామానికి చెందిన బిజెపి సర్పంచ్‌గా గెలుపొందిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని బుధవారం నారాయణపేట జిల్లా సర్పంచుల సన్మాన సభలో మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సన్మానించారు ఈ సందర్భంగా ఆరుణ మాట్లాడుతూ డాక్టర్ వృత్తిని ఎంత బాధ్యతగా అయితే నిర్వహించారు అదే మీకు నేడు ప్రజా ఆదరణ పొందారు నేడు ప్రజల్లో తనకంటూ ఒక పేరు సంపాదించుకొని ప్రజాప్రతినిధులుగా మాధ్వార్ గ్రామ సర్పంచ్ గా గణ విజయం సాధించారు సాధించినందుకు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి సర్పంచ్ శ్రీనివాసరెడ్డికి అందరూ తోడుండి సహకరించాలి అని డీకే అరుణ అన్నారు.పార్లమెంటు సభ్యురాలుగా అండగా ఉంటా అని గ్రామ అభివృద్ధె లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయొచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కథనోళ్ల శివానిని వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, రవికుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి, ఉట్కూర్ భాస్కర్, డాక్టర్ ఆశన్న, బిజెపి పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లారీల కొరతతో నిలిచిపోయిన ధాన్యం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** లారీల కొరత కారణంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది బస్తాల ధాన్యం కొనుగోలు చేసినా తరలింపు కాక నిలిచిపోయింది. దీనివల్ల రోజుల తరబడి కేంద్రాల వద్ద కాపలా కాయాల్సి వస్తుంది, రవాణా ఆలస్యం అవ్వడంతో పాటు,డ్రైవర్లు అదనపు డబ్బులు డిమాండ్ చేయడం వంటి సమస్యలతో రైతులు,కొనుగోలు కేంద్రం సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు దొడ్డు వడ్లను కొనడానికి రైస్ మిల్లర్లు ఆసక్తి చూపకపోవడం పెద్ద సమస్యగా మారింది.రైస్ మిల్లర్లు దొడ్డు రకం వరి ధాన్యం మాకొద్దంటే మాకొద్దు అంటున్నారని సమాచారం,దీంతో కొనుగోలు కేంద్రాల సిబ్బంది కూడా ఏమీ అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది.సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన ధాన్యం తరలింపు,దొడ్డు రకం వరి ధాన్యంను కూడా మిల్లర్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

## కేంద్రీయ విద్యాలయ స్థాపనకు స్థల పరిశీలన



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఏర్పాటు కాబోతున్న కేంద్రీయ విద్యాలయం నకు సంబంధించిన స్థల పరిశీలన, స్టాఫ్ క్వార్టర్స్‌కు సంబంధించిన ఏర్పాట్లు మొదలగు వివరాలను బుధవారం కేంద్రీయ విద్యాలయ బృందం సభ్యులు పాయల్ ప్రియదర్శిని, కృష్ణవేణి, హరి పరిశీలించారు. వీరి వెంట మండల తహసిల్దార్ ఝాన్సీ రాణి, మండల విద్యాధికారి జి.సురేష్,జిల్లా విద్యాశాఖ సూపరిండెంట్ వీర శేఖర్, సెక్టోరియల్ అధికారి అంపయ్య పాల్గొన్నారు. స్థల పరిశీలన అనంతరం కేంద్రీయ విద్యాలయ స్థాపనకు సంబంధించిన రిపోర్టును జిల్లా కలెక్టర్ కి సమర్పించడమైనది.

# ప్రజాపాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోనే గ్రామాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులతో కూడిన పాలకమండల ప్రజాప్రతినిధులను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మండలం మాజీ జడ్పీటీసీ వర్యులు మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నాయకత్వంలో మారేడుమాన్ దిన్నె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పెబ్బేటి రాజేశ్వరి మోహన్న, అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మేకల సుల్తానమ్మ కృష్ణయ్య, బోదాసు నిరంజన్, దాసర్ల సంతోషి శివుడు, బయ్య ఆంజనేయులులను, నక్కలపల్లి సర్పంచును, మరికల్ ఉపసర్పంచ్, ను వెన్న చర్ల సర్పంచులు, గంటరావుపల్లి సర్పంచ్ లక్ష్మణరావు, యాపట్ల సర్పంచ్ ను, చంద్రకల్ సర్పంచును, బాచారం, జొన్నలగూడ సర్పంచ్ ఆది ధర్మేందర్, సంజీవపూర్ సర్పంచులను శాలువా లతో సత్కరించి సన్మానించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల తీర్పును గౌరవిస్తూ గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించి మరింత ఉత్సాహంతో ప్రజలకు చేరువ కావాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధికి తోడ్పడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా అందేలా బాధ్యతగా పనిచేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల తాజా మాజీ ఎంపీపీ శ్రీ సూర్య ప్రతాప్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, మారేడుమాన్ దిన్నె గ్రామ మాజీ సర్పంచ్ అరవింద్, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు, పెబ్బేటి చిన్న బాలయ్య, ఇట్టే గాల్ రెడ్డి, కొమ్ము నిరంజన్, పాత్ల్య లక్ష్మణ్ నాయక్, మేకల సుధాకర్, పెబ్బేటి వెంకటస్వామి, చటమోని రాముడు, ఘనమోని స్వామి, వి. చిన్నయ్య, మెగావత్ శంకర్ నాయక్, దశరథం నాయక్, గంధం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా పని చేయాలి .. అధికారంలోకి రావాలి

### - సర్పంచుల సన్మాన సభలో ఎంపి డి కే అరుణ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బిజెపి బలపరచి ఎంపిక అయిన సర్పంచులు,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు ఆదర్శంగా పని చేసే రానున్న ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలనీ పాలమూరు ఎంపి డి కే అరుణ అన్నారు మంగళవారం నారాయణపేట జిల్లా సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణమ్మ గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నారాయణపేట జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిచిన 6వందల పై చిలుకు మందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ సీనియర్ నాయకులు నాగురావు నమజీ, రతంగ్ పాండు రెడ్డి, పగడకుల శ్రీనివాసులు, కొండయ్య,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, దోకూరు తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, బలరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ

### - కలెక్టర్ విజయేందిరబోయి



**కోయిలకొండ సూర్య న్యూస్ :** ఎరువుల బుకింగ్ యాప్ (యూరియా) ద్వారా కొనుగోలు విధానం, పంపిణీని కోయిల్ కొండ మండలం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. బుధవారం కోయిల్ కొండ మండల కేంద్రం లోని అగ్రో రైతు సేవా కేంద్రం లో యూరియా పంపిణీ విధానం గురించి డీలర్ల, రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. .యూరియా బుకింగ్ ను కలెక్టర్ స్వయం గా పరిశీలించి రైతులకు యాప్ వినియోగాన్ని గురించి అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ రైతులు వారి మొబైల్ నంబర్ మార్పు చేసుకోవాలని, అనుకున్న రైతులువారిక్లస్టర్‌కి సంబందించిన వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర మార్చుకోగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ గణేష్, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, గార్లపాడు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు లు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757